మా కలం.. మీ గళం..

# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 66 శనివారం 09 - 08 - 2025 పేజీలు: 8 వెల: 4

## సమస్యల పరిష్కారమే లక్ష్యం



3లో..

# శిక్ష నిందితులకో నాకో
# అర్థం కావడం లేదు

- వైఎస్ వివేకా హత్య కేసుపై సునీత ఆందోళన
- వాయిదాలకు నిందితులతో పాటు నేనూ కోర్టుకు హాజరవుతున్నా..
- ఇంకా ఎన్నేళ్లు న్యాయ పోరాటం చేయాలని ఆవేదన వ్యక్తం



మన గళం డెస్క్ : వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులంతా యథేచ్ఛగా బయటే తిరుగుతున్నారని ఆయన కుమార్తె వైఎస్ సునీత ఆరోపించారు. పులివెందులలో వివేకా ఘాట్ వద్ద సునీత దంపతులు నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వాయిదాలకు నిందితులతో పాటు నేనూ కోర్టుకు హాజరవుతున్నా అని తెలిపారు. శిక్ష నిందితులకో.. తనకో అర్థం కావడం లేదని అన్నారు. ఇంకా ఎన్నేళ్లు న్యాయ పోరాటం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ వివేకా హత్య కేసులో దర్యాప్తు పూర్తయ్యిందని సీబీఐ తెలిపిందని.. కానీ ఆ దర్యాప్తు ఇంకా అసంపూర్తిగా ఉందని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశానని చెప్పారు. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. నాన్న హత్య రోజు అవినాశ్ రెడ్డి వచ్చి.. ముగ్గురు పేర్లు రాసి సంతకం పెట్టమన్నారని తెలిపారు. పోలీసులను బెదిరించి సాక్ష్యాధారాలన్నీ తుడిపివేశారని పేర్కొన్నారు. ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా మళ్లీ బెదిరించాలని చూస్తున్నారని చెప్పారు. పులివెందుల డీఎస్పీతో అవినాశ్ రెడ్డి, సతీశ్ కుమార్ రెడ్డి బెదిరించే విధంగా మాట్లాడుతున్నారని, పాత పులివెందుల కాదని, హింస లేని కొత్త పులివెందులను ప్రజలుచూడాలని అనుకుంటున్నారని తెలిపారు. నిన్న కడప ఎస్పీ అశోక్ కుమార్‌ను తన భర్త రాజశేఖర్ రెడ్డితో కలిసి సునీత కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ‘ మా నాన్నను గొడ్డలితో నరికి చంపి, గుండెపోటుగా చిత్రీకరించారు. హత్య తర్వాత అక్కడికి వెళ్లిన నాకు ఓ లేఖ ఇచ్చారు. ఆదినారాయణ రెడ్డి, బీటెక్ రవి, అప్పట్లో టీడీపీలో ఉన్న సతీశ్ రెడ్డి మా నాన్నను చంపినట్లు ఉన్న ఆ లేఖపై సంతకం చేయాలన్నారు. కానీ నేను చేయలేదు. దీంతో మేమే చంపామంటూ మాపై ఆరోపణలు చేశారు. సాక్షులను బెదిరిస్తున్నామని మాపైనే కేసులు పెట్టారు’ అని ఆవేదన వ్యక్తం చేశారు.నాన్నను చంపినట్లు ఉన్న ఆ లేఖపై సంతకం చేయాలన్నారు. కానీ నేను చేయలేదు. దీంతో మేమే చంపామంటూ మాపై ఆరోపణలు చేశారు. సాక్షులను బెదిరిస్తున్నామని మాపైనే కేసులు పెట్టారు’ అని ఆవేదన వ్యక్తం చేశారు.



## అమెరికాకు భారత్
# భారీ షాక్

అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లను నిలిపివేయనున్న భారత్!

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలను భారత్ తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా భారీ సుంకాలను విధించడంతో, ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ ‘రాయిటర్స్’ కథనం పేర్కొంది. ‘ ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తీసుకున్న ఈ అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) 2 లో..

## ఈసీకి రాహుల్‌గాంధీ
# వార్నింగ్



మన గళం, న్యూఢిల్లీ : భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత ), లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంను హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరు లోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ 2 లో..

## రాఖీ బంధం - స్నేహం, సోదరత్వానికి చిహ్నం







మనగళం, కర్నూలు సిటీ : రాఖీ పర్వదినం సందర్భంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సహచర సభ్యులకు రాఖీ కట్టారు. నరసరావుపేట ఎంపీ క్రిష్ణదేవరాయలు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మత్తుకుమిల్లి, కర్నూలు ఎంపీ నాగరాజు, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మినారాయణకు ఈ సందర్భంగా బైరెడ్డి శబరి రాఖీ కట్టారు. రాఖీ బంధం పరస్పర గౌరవం, సోదరత్వాన్ని బలపరుస్తుందని ఈ సందర్భంగా శబరి తెలిపారు.





## వైసీపీకి ఓటమి భయం
# పట్టుకుంది

- వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్

మన గళం, అమరావతి : పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందోళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు. పులివెం దులలో నెలకొన్న పరిస్థితులపై 2 లో..


## కేంద్ర కేబినెట్
# కీలక నిర్ణయాలు



మన గళం, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ఉజ్వల యోజన కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. దాని కోసం రూ.12,060 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పింది. అసోం, త్రిపుర రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీకి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. రూ.7,250 కోట్ల చొప్పున ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. సాంకేతిక విద్య కోసం రూ.4,200 కోట్లు ప్రకటించినట్లు కేంద్రం వెల్లడించింది. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల అప్‌గ్రేడ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటిచింది. దేశీయలో నష్టాలకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు పరిహారం చెల్లించేందుకు రూ.30,000 కోట్లు కేటాయించినట్లు వివరించింది. మరక్కనం - పుదుచ్చేరి 4-లైన్ హైవే 2 లో..

## వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్
# విగ్రహాల మీద చూపిస్తారా?

- నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారన్న షర్మిల



మన గళం, అమరావతి : నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై ఉన్న రాజకీయ కోపాన్ని ప్రజానాయకుడు వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం దారుణమని ఆమె విమర్శించారు. ‘వైఎస్ఆర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చివరి క్షణం వరకు ప్రజల కోసం తన 2 లో..

## గుంటూరులో దొంగ నోట్ల కలకలం

- పోలీసు డిపార్టుమెంట్ అంటూ బుకాయింపు
- నకిలీ 500 నోట్లు మారుస్తూ పట్టుబడిన రత్నగిరి కాలనీకి చెందిన గోపిరెడ్డి, జ్యోతి
- స్థానికులు నిలదీయగా సోదరుడు పోలీసు డిపార్టుమెంట్ అంటూ బుకాయింపు



మన గళం డెస్క్ : గుంటూరులో దొంగనోట్ల చెలామణీ కలకలం రేపింది. నగరంలోని రత్నగిరికాలనీలో ఓ అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్న గోపిరెడ్డి, జ్యోతి నకిలీ 500 రూపాయల నోట్లు మారుస్తూ పోలీసులకు చిక్కారు. గురువారం రాత్రి పట్టాభిపురం ప్రధాన రహదారిలో తోపుడు బండిపై వద్దకు వెళ్లి ఇద్దరు 100 2 లో..

# అమెరికాకు భారత్ భారీ షాక్

విలువైన రక్షణ ఒప్పందాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతో పాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8 గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన చర్చలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా, ఆ పర్యటన కూడా రద్దయినట్టు సమాచారం.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంగా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దీంతో మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. అయితే, ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని భారత్ పేర్కొంది.

అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత వర్గాలు తెలిపాయి. అయితే, ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఓ భారత అధికారి తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్, సంప్రదాయంగా రష్యాపై ఆధారపడినా, ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

# ఈసీకి రాహుల్‌గాంధీ వార్నింగ్

గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని, అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



కోసం రూ. 2,157 కోట్ల కేటాయింపు జరిగినట్లు మోదీ సర్కార్ చెప్పుకొచ్చింది. అనంతరం అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై కేబినెట్‌లో చర్చ జరిగింది. అమెరికా సుంకాలకు భారత్ దీటైన కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేసినట్లు భారత్ ప్రకటించింది. ఇప్పటికే అమెరికా క్షిపణుల కొనుగోళ్లు నిలిపివేసినట్లు భారత్ తెలిపింది. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అమెరికా పర్యటన కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఇటీవల భారత్‌పై 50 శాతం టారిఫ్ విధిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమశాఖ ఈఎన్‌సీ

మన గళం డెస్క్ : ఈ నెలాఖరులో ఉద్యోగం బాధ్యతల నుంచి రిటైర్ కానున్న ఓ ఉన్నతాధికారి ఈలోపే అందినంతా దోచుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఏకంగా 5 కోట్ల రూపాయలను లంచంగా డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కారు. గిరిజన సంక్షేమశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సబ్బవరపు శ్రీనివాస్ విజయవాడలోని తన కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ గురువారం పట్టుబడ్డారు. ఏసీబీ కేసుల్లో శ్రీనివాస్ ఇరుక్కోవడం ఇది మూడోసారి. విజయవాడ గిరిజన భవన్‌కు సమీపంలోని కార్యాలయంలో గుత్తేదారు నుంచి 25 లక్షల రూపాయల నగదు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. మొత్తం 25 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్, జాయింట్ డైరెక్టరు పర్యవేక్షణలో విజయవాడ, శ్రీకాకుళం డీఎస్పీలు సుబ్బరావు, రమణమూర్తి నేతృత్వంలో సుమారు 10 మంది సిబ్బంది కార్యాలయంలో తనిఖీలు జరిపారు.

**- లంచంగా రూ.5 కోట్లు డిమాండ్**

ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమశాఖ ఈఎన్‌సీ ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖకు చెందిన సత్యసాయి కన్‌స్ట్రక్షన్స్ అధినేత చెరుకూరి కృష్ణంరాజు ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, ఇతరత్రా పనులు చేశారు. ఏడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణంతోపాటు ఇతర సివిల్ పనులకు కృష్ణంరాజు గుత్తేదారుగా పని చేశారు. వాటికి సంబంధించి 35 కోట్ల 50 లక్షల రూపాయల వరకు బిల్లులు రావలసి ఉంది. ఈ విషయమై ఈఎన్‌సీ శ్రీనివాస్‌ను సంప్రదించగా తనకు రూ.5 కోట్లు ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తానన్నారు. 5 కోట్ల రూపాయలు లంచంగా ఇస్తేనే బిల్లు బకాయిలు చెల్లిస్తామంటూ ఈఎన్‌సీ సబ్బవరపు శ్రీనివాస్ వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ గుత్తేదారు విజయవాడ ఏసీబీని ఆశ్రయించారు.

# వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది

మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయపడుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు. పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సానుకూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. 'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను



ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?

ప్రాణాలను అర్పించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. అలాంటి మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదు, పేటెంట్ హక్కు కాదు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి విగ్రహాలను కూల్చడం ఎక్కడి దిక్కుమాలిన చర్య? అని షర్మిల ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, కానీ అదే సాకుతో విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆమె స్పష్టం చేశారు. "మహానేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించింది. ఇప్పుడు ఆ విగ్రహాన్ని తొలగించడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆమె వ్యాఖ్యానించారు.

వైఎస్ఆర్ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజాభిమానాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశం స్పష్టమవుతోందని షర్మిల విమర్శించారు. "వైసీపీకి వైఎస్ఆర్ విగ్రహాలకు సంబంధం లేదు. ఆ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజల మనోభావాలను అవమానపరుస్తున్నారు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి. లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాం"

# గుంటూరులో దొంగ నోట్ల కలకలం

రూపాయలకు శనక్కాయలు కొనుగోలు చేసి 500 నోటు చిరు వ్యాపారికి ఇచ్చారు. ఆయన వారికి నాలుగు వందలు తిరిగి ఇచ్చారు. తర్వాత అక్కడే ఉన్న బెంగుళూరు అయ్యంగారి బేకరీకి వెళ్లి కూల్‌డ్రింక్ తీసుకుని మరో 500 రూపాయల నోటు ఇచ్చారు. అక్కడ వ్యాపారి మిగతా నగదు ఇచ్చే క్రమంలో నోటు పల్చగా ఉండటం గమనించి అనుమానం వచ్చి కేకలు వేశారు. దీంతో గోపిరెడ్డి, జ్యోతి 500 రూపాయల నోటు వెనక్కి తీసుకుని 100 రూపాయలు ఇచ్చి హడావుడిగా వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇంతలో జనం గుమిగూడి అక్కడి నుంచి గోపిరెడ్డి, జ్యోతిని ముందుకు కదలనివ్వకుండా నిలదీశారు. మా సోదరుడు రామిరెడ్డి పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటూ గోపిరెడ్డి బెదిరింపులకు దిగారు. సమాచారం అందుకున్న పట్టాభిపురం పోలీసులు అక్కడకు చేరుకుని ఆ ఇద్దరినీ విచారించారు.

హైదరాబాద్‌లో కన్సల్టెన్సీ ఉందని మాయమాటలు చెప్పి నిందితులు తప్పించుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు గోపిరెడ్డిని అదుపులోకి తీసుకునే క్రమంలో వారి ద్విచక్ర వాహనం వద్ద ఉన్న బ్యాగ్‌ను ముఠాలోని మరొకరు తీసుకుని పరారయ్యారు. గోపిరెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు నిర్వహించిన పట్టాభిపురం పోలీసులు, పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గత రెండు నెలల్లో పలు కేసులు: జూన్ నెలలో ఏలూరు జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాల్లోనూ పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. జూన్ నెలలో పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన పినిశెట్టి చక్రధర్ అనే వ్యక్తి బ్రాంచ్‌లో 83 దొంగ నోట్లను తన అకౌంట్‌లో జమ అయ్యేలా సీడీయంలో వేశాడు. అవి దొంగ నోట్లు కావడంతో మిషన్‌లోనే ఉండిపోవడంతో బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి, నోట్లు బ్యాంకు సీడీయంలో వేసిన వ్యక్తితో పాటు మరో నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి ఏకంగా 838 నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

జూన్ నెలలోనే దొంగ నోట్ల ముఠాలోని ప్రధాన నిందితుడిని ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ ముఠాగా ఏర్పడి దొంగ నోట్లు చలామణికి పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న కోడూరి రవితేజను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.65 లక్షల విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

# ఏపీకి వరుస అల్పపీడనాలు..



మన గళం, అమరావతి : ఉత్తర అంతర కర్ణాటక ప్రాంతం , దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ పై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. సగటు సముద్ర మట్టానికి 1.5 % 3.1 కి.మీ మధ్య ఎత్తులో విస్తరించింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ నుండి ఉత్తర శ్రీలంక వరకు తమిళనాడు తీరం మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉత్తర-దక్షిణ ద్రోణి విస్తరించి ఉంది. ఆగష్టు 13, 2025 నాటికి వాయువ్య బంగాళాఖాతం , దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఎల్లుండి: తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

రాయలసీమ:- ఈరోజు, రేపు: తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఎల్లుండి:

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

# హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వైఎస్ భాస్కర్ రెడ్డి

మన గళం, హైదరాబాద్ : వివేకా హత్య కేసు నిందితుడు వైఎస్ భాస్కర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఏపీకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే.. ఇప్పటికే షరతులతో కూడా బెయిల్‌పై భాస్కర్ రెడ్డి బయటే ఉన్న సంగతి తెలిసిందే. కాగా, ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఏపీలో ప్రవేశించవద్దని హైకోర్టు గతంలో షరతులు విధించింది. అయితే ఆ షరతులను సడలించాలని తాజాగా భాస్కర్ రెడ్డి పిటిషన్ వేశారు. పులివెందులలో తనకు వ్యవసాయం ఉందని, అనారోగ్యంతో ఉన్నానని ఏపీలో అడుగు పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన పిటిషన్‌లో వివరించారు. తాజాగా మాజీ మంత్రి వివేకా హత్య కేసు దర్యాప్తు పూర్తయినట్లు సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ఒక వేళ సుప్రీం ఆదేశిస్తే తదుపరి విచారణ జరుపుతామని సీబీఐ పేర్కొంది. ఈ మేరకు ధర్మాసనానికి సీబీఐ వెల్లడించింది. దీనిపై తాజాగా.. వైఎస్ సునీత కీలక వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్య కేసు నిందితులు ఇంకా బయట తీరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య తరువాత పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారని ఆరోపించారు. గత 6 ఏళ్ళుగా కేసుపై పోరాడుతూనే ఉన్నామని తెలిపారు. ఇంత వరకు దోషులకు శిక్ష పడలేదని అసహనం వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాడడానికి సెక్యూరిటీ పెట్టుకుని తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. ఏ రోజైనా కచ్చితంగా న్యాయం గెలుస్తుందని నమ్ముతున్నాని ధీమా వ్యక్తం చేశారు. న్యాయం కోసం ఎన్నాళ్లైనా పోరాడుతూనే ఉంటా అని సునీత స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్)-ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదం:-సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్.




మన గళండోన్ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఎన్నికల సంఘం కేంద్ర హెూం మంత్రి ఆదేశాలతో ఓటర్ లిస్టుల్ని మార్చేసి ఓటు హక్కును నిరాకరించి బిజెపికి రాజకీయంగా లభించేకూర్చాలన్ని ఎన్నికల కమిషన్ పథకం పనడం దుర్మార్గమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,పట్టణ కమిటీ సభ్యులు టి.శివరాం,ఐద్వానాయకురాలు షేమిమ్ బేగం, సిరినా,డివై ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నక్కి హరి, హబీబ్ బాషా అన్నారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న (ఎస్.ఐ.ఆర్) సవరణ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నిదేశించి వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సిస్ రివిజన్ (ఎస్ఐఆర్)ఎన్నికల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదం ఆ రాష్ట్రంలో రెండు నెలల్లో జరగబోయే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం ఇది ఉపయోగపడుతుందని బిజెపి, ఆర్ఎస్ఎస్ మతతత్వ అజెండా అమలులో కీలక పరిణామం ఈ (ఎస్ఐఆర్) సర్వే బీహార్ రాష్ట్రానికి మాత్రమే కాదు దేశమంతటా అమలు చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది గత కొన్ని సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా ప్రజలు తిరస్కరించిన పౌరసత్వ చట్ట సవరణకును (సిఏఏ) జాతీయ పౌరసత్వ రిజిస్టర్ (ఎన్ సిఆర్) చట్టాలను ఎస్ఐఆర్ పేరుతో దొడ్డి దారిన అమలు చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సిద్ధమైందని అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుని బిజెపి, మతత్వ అజెండాలో భాగంగా అమలు చేస్తున్న ఎస్ఐఆర్ చాలా ప్రమాదకరమని వారు తెలిపారు.ఓటర్ సమగ్ర సవరణ పేరుతో బీహార్లో దాదాపు 30 లక్షల మంది వలస కార్మికులకు ఓటర్ల జాబితా నుండి తొలగించాలని నోటీసులు ఇచ్చారు పొట్ట చేత పట్టుకుని దూర ప్రాంతాలకు పోతున్నవారికి ఎక్కడ ఓటు లేని పరిస్థితి వస్తుంది. ఐటీ ఉద్యోగాలు చేసేవారు సైతం ఇబ్బందుల్లో పడతారు కుటుంబ నేపథ్యం,పుట్టిన వివరాలు నిరూపించుకోవాలి ముస్లిం మైనార్టీలను,దళితులను, గిరిజనులను లక్ష్యంగా చేసుకొని విదేశీయుల పేరుతో ఓటు తొలగించే కుట్రలు సాగుతున్నాయని వారన్నారు.పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత అయితే ఇప్పుడు అది లోపించి బీహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ సర్వే నిర్వహించి దొడ్డి దారిన భారీ సంఖ్యలో ప్రజలు ఓటు కోల్పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. మత ప్రతిపాదికన పౌరులను విభజించే బిజెపి కుట్రలను ప్రజలు ఐక్యతతో తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, రాజేష్, అశోక్, సూర్య పద్మ, చాముండేశ్వరి, సుందరయ్య, రాజు, భూ లక్ష్మీ, సుంకన్న, లక్ష్మీదేవి, షాబానా, కురువ హరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై కన్న కొడుకే తల్లిని హతమార్చాడు

మన గళం, కర్నూలు క్రైమ్: బుధవారపేట బుడగ జంగాల వీధిలో రుద్రాక్షల జమ్మన్న అనే మద్యానికి బానిసైన వ్యక్తి కన్న తల్లినే హతమార్చాడు. ఇంట్లో తన భార్య పిల్లలతో నిద్రించిన రుద్రాక్షల జమ్మన్న మధ్య రాత్రి 2 గంటల సమయంలో లేచి తన అమ్మతో పడుకుంటానని వెళ్లాడు. కాసేపటికి అరుపులు వినిపించగా భార్య పిల్లలు వెళ్ళి తలుపు కొట్టి చూస్తే జమ్మన్న తన తల్లి (రుద్రాక్షల ఎల్లమ్మ) గుండెల మీద కూర్చొని చీర కొంగు నోటిలో కుక్కి ముక్కు మూసి ఉన్నాడు. భార్య పిల్లలు వచ్చేసరికి మా అమ్మ చనిపోయింది అని చెప్పి అక్కడ నుంచి పరారయ్యాడు. అనంతరం అతడి భార్య శారద... రుద్రాక్షల ఎల్లమ్మ మొహం పై నీళ్ళు చల్లగా ఆమె ఒకసారి హా అని తుది శ్వాస విడిచింది. మద్యానికి బానిసై డబ్బుల కోసమే ఇలా తల్లిని హత్య చేసాడని భార్య శారద తెలిపింది. చిన్న కూతురు జ్ఞానేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# పెట్టుబడి యాప్ ల పేరుతో సైబర్ మోసాలు



- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మనగళం, కర్నూలు క్రైం : సైబర్ మోసగాళ్లు పెట్టుబడి యాప్ ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఇటీవల మార్కెట్ మాస్టర్, హుడ్జ్, షేర్ బూస్టర్, క్విక్ ప్రాఫిట్, స్టాక్ విజార్డ్ వంటి పెట్టుబడి యాప్ లు సోషల్ మీడియా, టెలిగ్రామ్ గ్రూపులు, వాట్సాప్ ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను సైబర్ నేరగాళ్ళు మోసం చేస్తున్న ఘటనలు జిల్లాలో ఇటీవల వెలుగులోకి వచ్చాయన్నారు. అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపిస్తూ ఈ యాప్ ల ద్వారా లక్షల రూపాయలు వసూలు చేసి అనంతరం మూసివేస్తున్నారని తెలిపారు.

సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతారు ఇలా...

యాప్ ల ద్వారా '100% లాభం, రోజుకి 3-5% రిటర్న్స్' వంటి వాగ్దానాలు చేస్తారు. మొదట్లో చిన్న మొత్తాలపై లాభాలు చూపించి నమ్మకాన్ని కల్పిస్తారు. ఆ పై పెద్ద మొత్తాలను డిపాజిట్ చేయమని ఒత్తిడి చేస్తారు. డబ్బు పంపిన తరువాత యాప్ లేదా వెబ్సైట్ పనిచేయకుండా జాగ్రత్త పడుతారు. జాగ్రత్తలు పాటించాలి: పెట్టుబడులు చేసే ముందు సంబంధిత కంపెనీ, లేదా యాప్ సెబీ /ఆర్బీఐ గుర్తించిందా అనే విషయాన్ని పరిశీలించాలి. '100% లాభం, నష్టమేం ఉండదు' వంటి ప్రకటనలు మోసపూరితమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే పెట్టుబడి సూచనలను పూర్తిగా నమ్మవద్దు. ఎటువంటి అనధికారిక లింకులు లేదా యాప్ లలో డబ్బులు ట్రాన్స్ఫర్ చేయవద్దు. షేర్ బూస్టర్ లో పెట్టుబడితో మోసపోయిన మహిళ: కర్నూలు నగరానికి చెందిన ఒక మహిళ షేర్ బూస్టర్ అనే యాప్ ద్వారా రూ. 1 లక్ష 20 వేలు పెట్టుబడి పెట్టింది. టెలిగ్రామ్ గ్రూపు ద్వారా ఒక బ్రోకర్ సూచనలతో డిపాజిట్ చేసిన తర్వాత యాప్ ఎర్రర్ చూపించడంతో మోసపోయారు. అదేవిధంగా కర్నూలుకు చెందిన ఒక మహిళ హుడ్జ్ అనే యాప్ ద్వారా రూ. 90 వేలు పెట్టుబడి పెట్టింది. స్పెషల్ ప్లాన్ ద్వారా నెల రోజుల్లో డబుల్ అవుతుందని చెప్పి నమ్మబలికారు. అనంతరం యాప్ మూసివేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక వేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలి. ఈ తరహా మోసాల పై అప్రమత్తంగా ఉండండి. ఇతరులకు కూడా ఈ విషయాలను తెలియజేయండి. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు, కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

# ఎస్సీ యువకుడిపై దాడిని ఖండించిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : తిరుపతిలో ఎస్సీ యువకుడి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు. అధికారంలో ఉన్న ఐదేళ్ళ పాటు రాష్ట్రం లో అనేక అరాచకాలు సృష్టించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారం కోల్పోయినా అదే ధోరణిని సాగిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ ల పై దాడి చేయడం వైసీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. గతంలో మాస్కులు అడిగిన పాపానికి ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన డాక్టర్.సుధాకర్ పై దాడి చేయడం, డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేయడంతో పాటు అనేక మంది దళితుల పై దాడి చేశారన్నారు. తాజాగా బైక్ అద్దె చెల్లించలేదన్న కారణంతో భూమన అనుచరులు పవన్ కుమార్ అనే ఎస్సీ యువకుడి పై విచక్షణారహితంగా దాడికి పాల్పడడం దారుణమన్నారు.. ఇలాంటి దాడులను కూటమి ప్రభుత్వం సహించే ప్రసక్తే లేదన్న ఎంపీ నాగరాజు, దాడికి పాల్పడిన వారి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ

- కర్నూలు ట్రిపుల్ ఐటీ డీఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపకల్పన
- ప్రదర్శనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ట్రిపుల్ ఐటీ డీఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ రూపకల్పన కు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలం, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను రూపొందించాలని కలెక్టర్ ట్రిపుల్ ఐటీ డీఎం అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డీఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషన్ తీరుపై సీపీఎం ఆగ్రహం

మనగళం, కర్నూలు సిటీ : కేంద్ర ఎన్నికల కమిషన్ బీజేపీ అడుగులకు మడుగులు వత్తే విధంగా ఎస్ ఐ ఆర్ పేరుతో ప్రజాస్వామ్యయుతమైన ఓట్లను తొలగించడంతోపాటు అక్రమ ఓట్లను చేర్చే ప్రక్రియకు తెరలేపిందని సీపీఎం నాయకులు మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ లిస్ట్ లలో చేస్తున్న అవకతవకలపై సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి రాముడు, యం డి ఆనంద్ బాబు, జి రామకృష్ణ, ఎండి అంజిబాబు మాట్లాడారు. బీహార్ లో జరుగుతున్న ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ యొక్క భాగోతం బయటపడిందన్నారు. ఒక్కసారిగా 65 లక్షల ఓట్లు తీసివేయడం బీజేపీ కుయుక్తులకు అనుగుణంగా పనిచేయడమే అన్నారు. ఒక రాష్ట్రంలో ఉన్న ఓట్లు మరో రాష్ట్రంలో తమకు అనుకూలమైన వారివి ఎక్కించుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాల్సిన రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని తమ తాబేదారులతో నింపుకుంటుందన్నారు. బీహార్ ఓటర్ లిస్ట్ లలో ఒక్కసారిగా మూకుమ్మడి తొలగింపులపై దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాలన్నారు. బాధ్యత రహితంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషన్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్, నగేష్, విజయ్, నగర కార్యదర్శివర్గ సభ్యులు సాయిబాబా, నరసింహులు, సుధాకరప్ప, ప్రభాకర్, షరీఫ్, అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, మహిళా నాయకురాళ్లు పద్మ, వేణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్విట్ ఇండియా డే

మనగళం, కర్నూలు సిటీ : జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కర్నూలు కళా వెంకట్రావ్ భవనంలో శనివారం ఉదయం 10 గంటలకు 84 వ " క్విట్ ఇండియా డే " కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు ప్రకటన విడుదల చేశారు.కార్యక్రమానికి జిల్లా సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని బాషా అధ్యక్షత వహించనున్నారు. ముందుగా కొండారెడ్డి బురుజు వద్ద గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామన్నారు. అనంతరం కార్యాలయంలో పార్టీ పతాక ఆవిష్కరణ ఉంటుందన్నారు. తదనంతరం జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేస్తారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, పీసీసీ, డీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్, అనుబంధ సంస్థలైన జిల్లా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టీయూసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, సేవాదళ్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, లీగల్ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

# మహిళలను మోసగిస్తున్న కూటమి సర్కార్

మనగళం, కర్నూలు సిటీ : కూటమి నేతలు అమలు కానీ వాగ్దానాలు చేసి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసిందని వైసీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ వీ విజయ మనోహరి తెలిపారు. కర్నూలు వైసీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఈనెల ఆగస్టు 15 వ తేదీన ఉచిత బస్సు ఉచిత ప్రయాణం అంటూ మరోసారి మహిళలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,000 బస్సులు ఉంటే కేవలం 6,000 బస్సులలో మాత్రమే ఉచిత ప్రయాణం అని అంటున్నారు. ఎన్నికల ముందు ఎక్కడైకైనా వెళ్లొచ్చు, పుణ్య క్షేత్రాలను సందర్శించొచ్చు అంటూ హామీలు గుప్పించిన కూటమి నేతలు ఇప్పుడు మాటమార్చడం మహిళలను మోసగించడమే అని నిలదీశారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనుమతించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ప్రవేశపెట్టిందని, మద్యం షాపుల దగ్గర్నేతాగుతున్నందున మహిళలకు ఇబ్బంది కరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారమే లక్ష్యం



మనగళం, కర్నూలు సిటీ : ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తెలిపారు. ఈమేరకు శక్రవారం స్థానిక మాధవీ నగర్ లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రీవెన్స్ డే నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అప్పటికప్పుడు అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రతి సమస్యను చట్ట పరిధిలో పరిష్కరిస్తామని, ఆందోళన చెందొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితులకు హామీ ఇచ్చారు.

# పద్మావతి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో ఆరాధించారు.




ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. అనంతరం 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది. ఈ సందర్భంగా టీటీడీ ఈవో జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామని తెలిపారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామని వివరించారు.

భక్తులను విశేషంగా అకట్టుకున్న వ్రత మండపం

టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 40 మంది సిబ్బంది, 3 టన్నుల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల 30 వేల కట్ ఫ్లవర్స్ తో మూడు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. మండపం పైభాగంలో గజ లక్ష్మీ అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మి మూర్తులతో, రోజాలు, తామరపూలు లాంటి రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు తెలిపారు. భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో, పుష్కరిణి వద్ద, వాహన మండపం వద్ద, ఫ్రైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్ వద్ద కలిపి 5 ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జి.భానుప్రకాశ్ రెడ్డి, టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈఓ హరీంధ్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్, విజివోలు సురేంద్ర, రాంకుమార్ , ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నందవరంలో శ్రీ చౌడేశ్వరిమాత సన్నిధిలో వైభవంగా సామూహిక వరలక్ష్మివ్రతాలు





మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం లోని కాశీ విశాలాక్షి ప్రతిరూపమైన నందవరం శ్రీ చౌడేశ్వరి మాత దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం పురస్కరించుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలకు విశేష స్పందన లభించింది. ముందుగా ప్రధాన ఆలయంలో మూల అమ్మవారికి వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవమూర్తిని కొలువుంచి అమ్మవారి సమక్షంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు అక్కి సుబ్బయ్య, ప్రసాద్ ఆలయ వేద పండితులు ప్రదీప్ శర్మ, పవన్ శర్మ, రామకృష్ణ శర్మలు శాస్త్రోక్తంగా వరలక్ష్మి వ్రత పూజలను నిర్వహించారు. మండపం ఎదురుగా ఆలయ ప్రాంగణం చుట్టూ పెద్ద సంఖ్యలో ముత్తైదువులు సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ముత్తైదువులకు దేవస్థానం యంత్రాంగం పూజ సామాగ్రిని ఏర్పాటు చేసింది. వరలక్ష్మీ వ్రతాన్ని జరిపించుకున్న మహిళలకు దేవస్థానం తరపున జాకెట్, గాజులు, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్

- డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై స్పెషల్ డ్రైవ్
- జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్

మనగళం, కర్నూలు క్రైం : రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా ఆగష్టు నెల అంతా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాల డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఆగస్టు 10 వరకు: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంకెన్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్. ఆగస్టు 11%-%17 వరకు అతి వేగంగా వెళ్లే వాహనాల పై హై స్పీడ్ డ్రైవ్. ఆగస్టు 18%-%24 వరకు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారి పై హెల్మెట్ డ్రైవ్. ఆగస్టు 25%-%31 వరకు ప్రమాదాలకి ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు బ్లాక్ స్పాట్ గుర్తింపు డ్రైవ్ నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా సీ.ఐ లు/ ఎస్సై ల ఆధ్వర్యంలో పోలీసులు రహదారుల పై వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ ల పై నిఘా వేసి చర్యలు చేపట్టారు. జనవరి నుండి ఆగష్టు 7 వ తేది వరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై 5,397 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారి పై 11,362 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# ఒక వాల్ నుండి మరొక వాల్ మార్చిన ప్రభుత్వము



ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్

మనగళం, పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు సంబంధించిన పైప్ లైన్ కానీ వాల్స్ కానీ గ్రామాలలోనీ ప్రజలు పైపులు పగలగొట్టిన ఒక వాల్ నుండి మరొక వాల్ మార్చిన ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులకు నీళ్లు వచ్చే పైప్ లైన్ కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రైతులు చూసుకోవాలని అన్నారు. మన గ్రామ చెరువుల్లో నీళ్లు ఉంటే పశువులకు మరియు సాగు తాగునీటికి ఇబ్బందులు ఉండవని దానితోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. కావున 68 చెరువులకు సంబంధించిన పైపులకు కానీ వాల్స్ కు కానీ ఎటువంటి నష్టం కలగచేయకూడదని అలా కలగచేస్తే ప్రభుత్వం తీసుకుని కఠినమైన చర్యలకు బాధ్యులవుతారని తెలియజేశారు.

# మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వగృహంలో వైభవంగా శ్రీ వరలక్ష్మీ వ్రతం

మన గళం బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన రెడ్డి స్వగృహంలో శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంత్రి ఇంట్లో వివిధ ఫలపుష్పాలతో అలంకరించి ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో అమ్మవారి మూర్తిని ప్రతిష్టించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి దంపతులు శ్రీ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముత్తైదువులకు శ్రీమతి బీసీ ఇందిరమ్మ ముత్తైదువు తాంబూలాలు అందచేసి వారి ఆశీర్వచనం పొందారు. వ్రతం అనంతరం పెద్ద సంఖ్యలో విచ్చేసి, పూజల్లో పాల్గొన్న వారికి మంత్రి దంపతులు అన్నప్రసాదలు ఏర్పాటుచేసారు.





# కార్యాలయాల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలకు చెందిన డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు..

శుక్రవారం సాయంత్రం ఈటీపీఎస్ ఆన్లైన్ పోర్టల్ లో డాక్యుమెంట్ అప్లోడ్ చేసే అంశం పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలకు సంబంధించిన చట్టాలు, నియమ నిబంధనలు,కోర్ ఆర్డర్లు, మెమో లు, జీఓ లు, సర్కులర్ లు, ప్రొసీడింగ్ లు తదితర ముఖ్యమైన డాక్యుమెంట్లు స్కానింగ్ చేసి ఈటీపీఎస్ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓ లు కూడా తమ కార్యాలయాల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలన్నారు. రియల్ టైం గవర్నెన్స్ లో ఈ ప్రక్రియను నిర్వహించడం జరుగుతోందని, అన్ని శాఖల అధికారులు మూడు రోజుల లోపు డాక్యుమెంట్ ల అప్లోడ్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహా గౌరీ అమ్మవారికి అభిషేకం

మనగళం, కర్నూలు సిటీ : జయ గురుదత్త గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో కర్నూలు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా మహా గౌరీ అమ్మవారికి ప్రాతః కాలంలో విశేషంగా అభిషేకం అర్చనలు నిర్వహించారు. మహా గౌరీ అమ్మవారి సన్నిధిలో ఉదయం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా సాగాయి. దుర్గా పూజ, లలితా సహస్రనామ పారాయణం, లలిత, త్రిశతి,దుర్గ అష్టోత్తర పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రదోషకాల పూజ, లక్ష్మీ సహస్రనామార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.




# పీయమ్ విశ్వకర్మ కిట్లు అందజేత



మనగళం, కోడుమూరు : కోడుమూరు బీజేపీ నేత వేల్పుల గోపాల్, రూరల్ మండల అధ్యక్షుడు బెస్తఈరన్న పీఎం విశ్వకర్మ కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పీయమ్ విశ్వకర్మ యోజన భాగంగా 18 రకాల చేతివృత్తుల వ్యక్తులకు ప్రత్యేకంగా నెలరోజులు స్కిల్ డెవలప్మెంట్ పై శిక్షణ ఇస్తున్నామన్నారు. చేతి వృత్తి పనుల ద్వార జీవనం సాగిస్తున్నటువంటి కార్పెంటర్ లబ్ధి దారులకు కిట్లు అందజేశామని వారు తెలిపారు.

# సూర్యనారాయణ స్వామికి పూజలు

మనగళం, కర్నూలు సిటీ : గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో కర్నూలు సూర్యనారాయణ స్వామివారి దేవాలయాన్ని డీఆర్ఓ వెంకటనారాయణమ్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సూర్యనారాయణ స్వామి వారికి విశేష పూజలు చేశారు. అనంతరం దేవాలయంలోని దేవి దేవతలను దర్శించుకున్నారు. అర్చకులు డీఆర్ఓకు తీర్థ ప్రసాదాలు అందచేసి, ఆలయ మర్యాదలతో సత్కరించి ఆశీర్వదించారు. ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ టీఎస్ రామకృష్ణ ఆలయ జ్ఞాపికను డీఆర్ఓకు అందజేశారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

సకల జనుల తెలంగాణలో వివక్షలేల?

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అర్పించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ముల్కీ ఉద్యమం మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు అన్ని దశల్లోనూ ఆయన ఉద్విగ్నంగా భాగస్వాములయ్యారు. 'ప్రజలకు తమ కష్టాలకు సంబంధించిన అనుభవాలు ఉంటాయి కానీ, కారణాలు తెలియవు. వాటిని తెలియజేసే కర్తవ్యం బుద్ధిజీవులదే'నని జయశంకర్ సార్ నిశ్చితాభిప్రాయం. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను పూసగుచ్చినట్టు వివరించే బాధ్యతను జయశంకర్ సార్ ఒక పవిత్ర కర్తవ్యంగా స్వీకరించారు. రెండు భిన్న చారిత్రక దశలను కలిగి ఉన్న ప్రాంతాలను కలపటం వల్ల జరిగిన అనర్థాన్ని, ఆంధ్ర వలస వాదానికి తెలంగాణ బలైపోయిన తీరును ఆయన ఆధారాలతో సహా నిత్యం రికార్డు చేస్తూ వచ్చిండ్రు. ప్రాంతీయ అసమానతల అధ్యయనానికి ఆయన నూతన ఒరవడి దిద్దిండ్రు. కేసీఆర్‌కు వెన్నంటి ఉంటూ తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు మద్దతుగా దేశవ్యాప్తంగా రాజకీయ పక్షాల నుంచి ఆమోద లేఖలను సంపాదించడం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. భావజాల రంగంలో జయశంకర్ సార్ చేసిన కృషి వల్లనే సమైక్యవాదం నిలబడలేకపోయింది. జయశంకర్ సార్ రచనలు ఉద్యమకారులకు గొప్ప ఆయుధాలైనయి. తెలంగాణ ఎల్లెడలా పర్యటిస్తూ ఉద్యమకారులకు నైతిక ట్కస్థైర్యాన్ని అందించారు. భిన్న భాషలు, కులాలు, మతాల ప్రజలు సామరస్యంగా జీవించే సంపద్వంతమైన తెలంగాణ సంస్కృతికి ప్రతీక జయశంకర్ సార్. తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో పాండిత్యం కలిగిన ప్రతిభామూర్తి. ఒక మతానికి ఒక భాష ఉండవచ్చును కానీ, భాషకు మతం ఉండదని ఆయన పదే పదే చెప్పేవారు. హిందూస్థానీ భాషగా ఉర్దూ పట్ల ఆయనకు అమితమైన గౌరవం, అభిమానం ఉండేది. ఉపన్యాసాల్లో మిర్జా గాలిబ్, సాహిర్ లూధియాన్వీ, మగ్దూం మొహియుద్దీన్ వంటి ఉర్దూ కవుల కవిత్వ పంక్తులను ఆయన విరివిగా ఉటంకించేవారు. స్ఫుటమైన తెలుగులో ఎంత గొప్పగా ఉపన్యాసం చెప్పేవారో ఫసీ ఉర్దూలో అంతే గొప్పగా ఉపన్యసించేవారు. 'నా ఆలోచన మొదట ఉర్దూలో సాగుతుంది. ఆ తర్వాత సమానార్థకాలైన తెలుగు లేదా ఆంగ్ల పదాలను నేను ఎంచుకుంటా'నని ఆయన చెప్పేవారు. అయితే, ప్రజాకవి కాళోజీ, ఆచార్య జయశంకర్ వంటి పెద్దలు నెలకొల్పిన మత సామరస్య విలువలను మంటగలిపే ప్రయత్నం మన తెలంగాణలో పెచ్చరిల్లడం విషాదం. జయశంకర్ సార్ స్ఫూర్తితో ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు బుద్ధిజీవులను సమాయత్తం చేసే ప్రయత్నం చేస్తున్నది తెలంగాణ వికాస సమితి.

ఓం సహనా వవతు సహనౌ భునక్తు సహవీర్యం కరవావహై తేజస్వినా వధీతమస్తు మావిద్విషావహై ఓం శాంతిః శాంతిః శాంతిః ఒకరినొకరు ద్వేషించకుండా కలిసి జీవించాలని, కలిసి పంచుకోవాలని, కలిసి విశ్వశాంతికై పాటుపడాలని శాంతి మంత్రాన్ని ప్రవచించిన నేల మన భారతదేశం. భారతీయ ఆధ్యాత్మిక తేజోమూర్తిగా విలసిల్లిన స్వామి వివేకానంద చికాగోలో సర్వమత సమ్మేళనంలో తన ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ 'భారతీయులమైన మేము సర్వమత సహనాన్నే కాక సర్వమతాలు సమానమని విశ్వసిస్తాం. సమస్త దేశాల నుంచి పరపీడితులై, శరణాగతులై వచ్చిన వారికి శరణమిచ్చిన దేశం నా దేశమని గర్విస్తున్నాను. రోమన్ల నిరంకుశత్వానికి గురై దక్షిణ భారతానికి వచ్చి శరణు పొందిన యూదులను, జొరాష్ట్రీయ సంఘంలో మిగిలిన పారశీకులను కౌగిట చేర్చుకొని ఆదరించిన నా ధర్మాన్ని చూసి గర్విస్తున్నాను. ఆకాశాత్పతితం తోయం, యథా గచ్ఛతి సాగరం, సర్వ దేవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి.. వివిధ ప్రదేశాల్లో జన్మించిన నదులు సముద్రంలో కలసినట్లే, వివిధ భావాలచే మనుషులు అవలంబించే వివిధ ఆరాధనా మార్గాలు వేరువేరుగా కనపడినా, సర్వేశ్వరా, నిన్నే చేరుతున్నవి' అని పేర్కొన్నారు. జాతీయోద్యమ కాలంలో 'ఈశ్వర్ అల్లా తేరేనామ్.. సబ్ కో సన్మతి దేభగవాన్' అని మహాత్మాగాంధీ ప్రబోధించిన సర్వమత సమానత్వ సందేశం జాతి జనులను ఒక్కతాటిపై నడిపించింది. ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించింది.సమతామూర్తి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని శాంతి, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆధునిక విలువలకు ప్రతిబింబంగా తీర్చిదిద్దారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు, సంస్కృతులకు సమాన హక్కులను, గౌరవాన్ని ప్రమాణం చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మనం జరిపిన పోరాటం సైతం సకల జనుల స్ఫూర్తిని చాటింది. మనం చేసిన సమ్మె సకల జనుల సమ్మె. అంతేకానీ అది ఒక మతానికో, కులానికో చెందిన సమ్మె కాదు. వివక్షకు వ్యతిరేకంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ వర్గం పట్ల, ఏ మతం పట్ల వివక్ష ఉండకూడదు. ప్రభుత్వాలు ఏవైనా అన్ని వర్గాలు, మతాలు, కులాల ప్రజలను విశ్వాసంలోకి తీసుకుంటూ, అందరినీ ఒక్కటిగా నిలుపుతూ శాంతి సామరస్యాలను కాపాడుతూ తెలంగాణను ప్రగతి పథంలో నడిపించాలి. భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి ఒక మతఘర్షణ స్థాయికి కుదించిన సినిమాకు ప్రస్తుత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇది గద్దర్ పాటించిన విలువలకు, తెలంగాణ గంగాజమునా తెహజీబ్‌కు విఘాతం కలిగించిన ప్రతీఘాతుక చర్య. 'జై తెలంగాణ' నినాదాన్ని మసకబార్చటం కూడా తీవ్ర అభ్యంతరకర చర్యగా భావిస్తున్నాం. తెలంగాణలో వందల సంవత్సరాలుగా నెలకొన్న గంగాజమునా తెహజీబ్‌ను కాపాడుకోవటం కోసం తెలంగాణ వికాస సమితి ఈనెల 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తి సభను నిర్వహిస్తున్నది. ఈ సభలో ప్రముఖ సినీనటులు ప్రకాశ్‌రాజ్ 'వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం' అనే అంశంపై ఆచార్య జయశంకర్ స్మారకోపన్యాసం చేస్తారు. ప్రొఫెసర్ హరగోపాల్ విశిష్ట అతిథిగా పాల్గొంటారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వి.ఎస్.ప్రసాద్, విఖ్యాత నవలా రచయిత అంపశయ్య నవీన్, ప్రముఖ ఇంజినీరు, సామాజికవేత్త శ్రీధర్‌రావు దేశ్‌పాండేలకు గౌరవ పురస్కారాలు అందజేస్తున్నాం. ప్రజాస్వామిక వాదులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత





మన గళం, డోన్ : మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఒక ఉద్యమంగా చేపట్టాలని స్ఫూర్తి సేవా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం నాడు డోన్ పట్టణానికి చెందిన యువకుడు హుసేన్ పుట్టినరోజు సందర్భంగా హుసేన్ కుటుంబ సభ్యులు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని మహాత్మ జ్యోతి రావ్ బాపూలే గురుకుల స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. హుసేన్ 38 వ పుట్టినరోజు సందర్భంగా 38 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న హుసేన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హుసేన్ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ హితం కోరుతూ మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుసేన్, ఆయన కుటుంబ సభ్యులు, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, వసంత్, ఫిజికల్ డైరెక్టర్ మోహన్ గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు తెలుగు విజయ్, రాజశేఖర్, పాతపేట వెంకటేష్, ఖయ్యుమ్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (08.08.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## కీర్తి శేషులు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి 105వ జయంతి వేడుకలు సందర్భంగా క్రికెట్ పోటీలు

మన గళండోన్ పట్టణం సమీపంలోని వెంకటేశ్వర ఐటిఐ కాలేజ్ వెంకట నాయిని పల్లె రోడ్డు దగ్గర ఈరోజు శుక్రవారం కీర్తిశేషులు కోట్ల విజయభాస్కర్ రెడ్డి 105 వ జయంతిని పురస్కరించుకొని వారి స్మారకార్థంగా డోన్ పట్టణ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రికెట్ పోటీలు కోట్ల అభిమానులైన రైల్వే సుభాన్ మరియు అజీజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈయొక్క పోటీలను టిడిపి సీనియర్ నాయకు ఓబులాపురం శశి రెడ్డి, మాజీ ఎంపీపీ శేషిపణి గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికెహరికిషన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికె పణిరాజ్, ఓంప్రకాశ్, బాద్షా కమల్ తదితరులు కలసి ప్రారంభించారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు

**– ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు**

మనగళం శ్రీశైలం : సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న 1600 మందికిపైగా మహిళలు వ్రతములో పాల్గొనవారందరికీ చీర, రవికవస్త్రం, వృక్ష ప్రసాదం అందజేత వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు వరలక్ష్మీవ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు (08.08.2025) దేవస్థానం ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది. ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ ఉచిత సామూహికవ్రతాలు నిర్వహించబడ్డాయి. సుమారు 1600 మందికి పైగా భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికోసం వేరువేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం అధ్యాపక (స్థానాచార్యులు) వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది. వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, కంకణాలు, వృక్షప్రసాదంగా తులసి, ఉసిరి మొక్కలు, పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేయబడ్డాయి.




వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్లదర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దంపతులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, అమ్మవారి ప్రధానార్చకులు యం. ఉమానాగేశ్వర శాస్త్రి, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణ శర్మ, అధ్యాపక యం. పూర్ణానందం, పలువురు అర్చకస్వాములు, వేదపండితులు, పలు విభాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన వైదికసంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారు మహాశక్తి స్వరూపిణి శ్రీభ్రమరాంబాదేవివారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైలమహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందరు కూడా ఎంతో అదృష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు. శ్రీశైలమహాక్షేత్రంలో చేసే ఏ పుణ్యకార్యమైన వెయ్యింతల ఫలితాన్నిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. కాగా భక్తులందరూ వ్రతక్రియను సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా చంద్రవతి కల్యాణమండపంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డి స్క్రీనును కూడా ఏర్పాటు చేయడం జరిగింది





## శ్రీశైలంలో శాస్త్రోక్తంగా ప్రారంభమైన





మనగళం శ్రీశైలం : కర్నూలు, నంద్యాల జిల్లాలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు వైభవంగా జరుగుతన్నాయి. మహిళలు అమ్మవారి ఆలయాలకు చేరుకొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేస్తున్నారు. శ్రీశైలంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. పై వీడియోలో లైవ్ చూడొచ్చు.

# హెూటల్ మేనేజ్ మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

మనగళం, నంద్యాల: కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖలు సంయుక్తంగా తిరుపతి కేంద్రంలో నిర్వహించబడుతున్న "స్టేట్ ఇని స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రిషియన్ లో 2025-26 సంవత్సరానికి హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులకు నంద్యాల జిల్లాలో ఆసక్తి గలవారి నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈమేరకు తిరుపతి స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజి మరియు అప్లైడ్ న్యూట్రిషియన్ కళాశాల లెక్చరర్ ఎన్.శివరామకృష్ణ చౌదరి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 13వ తేదీలోగా కళాశాలకు అందేలా పంపాలని సూచించారు. ధరఖాస్తులు, ఇతర ఏదైనా సమాచారం కొరకు సెల్ నెం. 9701343846, 9100558006, 9502113163 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కోర్సులకు వయో పరిమితి లేదు. బీ.యస్.సీ (హెచ్ అండ్ హెచ్.ఎ) 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుకు ఇంటర్-40% కంటే ఎక్కువ ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సులో ఎఫ్ అండ్ బీ ప్రొడక్షన్, ఎఫ్ అండ్ బీ సర్వీసెస్, ఫ్రంట్ ఆఫీస్ అండ్ హౌస్ కీపింగ్ నేర్పించి నాలుగు నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇప్పిస్తారు. సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ (సీసీఎఫ్ బీఎస్) కోర్సుకు యస్.యస్.సీ పాసైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సులో ఐదు నెలల పాటు రెస్టారెంట్, బార్ సర్వీస్ నేర్పించి 1 నెలపాటు ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇప్పిస్తారు. సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ (సీసీఎఫ్ బీఎస్) కోర్సుకు యస్.యస్.సి పాసైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ కోర్సులో ఐదు నెలల పాటు రెస్టారెంట్ , బార్ సర్వీస్ నేర్పించి 1 నెలపాటు ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇప్పిస్తారు. ధరఖాస్తులను 13.08.2025 లోపు స్టేట్ ఇని స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ మరియు అప్లైడ్ న్యూట్రిషియన్ కళాశాల, ఎస్వీ జూ పార్క్ దగ్గర, ఏపీ టూరిజం ట్రాన్స్పోర్ట్ యూనిట్ పక్కన, పేరూరు గ్రామం పెరుమాళ్ళపల్లి పోస్ట్, తిరుపతి 517505 చిరునామాకు పంపాలని కళాశాల లెక్చరర్ ఎన్ శివరామ కృష్ణ చౌదరి తెలిపారు.

# పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 08.08.2025) మధ్యాహ్నానికి పౌర్ణమి ఘడియలు రావడంతో శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.





# రిలయన్స్ రిటైల్ 33 వేల కోట్ల పెట్టుబడి

మనగళం : రిలయన్స్ రిటైల్ గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.33,696 కోట్ల పెట్టుబడులు పెట్టింది. రిటైల్ రంగాన్ని మరింత విస్తరించడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి అంతక్రితం ఏడాది పెట్టిన పెట్టుబడులతో పోలిస్తే 37 శాతం పెరిగినట్టు తన వార్షికపు నివేదికలో వెల్లడించింది. దీంతో రిటైల్ అవుట్‌లెట్ల సంఖ్య 20 వేలకు చేరువైంది. రూ.3.30 లక్షల కోట్ల స్థాయిలో ఉన్న దేశీయ రిటైల్ రంగంలో రిలయన్స్ రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నట్టు ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ చెప్పారు. మరోవైపు, రిలయన్స్ టెలికాం వెంచర్ జియో దూకుడు పెంచింది. 6జీ సేవలు అందించడానికి అవసరమైన టెక్నాలజీపై దృష్టిసారించింది.




# ఇరువురి జీవితాల్లో వెలుగును ప్రసాదించిన రెంటాల లక్ష్మీనారాయణ



మనగళం, నంద్యాల రెడ్ క్రాస్ జిల్లా మాజీ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఎండి, కాత్యాయని గ్రూప్ అధినేత మారుతి కుమార్ తండ్రి రెంటాల లక్ష్మీనారాయణ ఆకస్మికంగా చనిపోవడంతో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్రములు సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ గారు తెలిపారు. స్థానిక మారుతి టౌన్ షిప్ లోని తన నివాసంలో రెంటాల లక్ష్మీనారాయణ గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో మారుతి కుమార్, రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ దస్తగిరి పర్ల దృష్టికి తీసుకుపోవడంతో కర్నూల్లోని రెడ్ క్రాస్ ఐ బ్యాంకు బృందానికి తెలియపరచగా వారి సిబ్బంది ఈరోజు ఉదయము లక్ష్మీనారాయణ నేత్రంలను సేకరించడం జరిగిందని, గత సంవత్సరం ఆగస్టు 25వ తేదీన మారుతి కుమార్ గారి తల్లి శ్యామలమ్మ నేత్రదానంతో నంద్యాల పట్టణంలో ఈ ప్రక్రియను మొదలు పెట్టడం జరిగిందన్నారు. అప్పటినుండి ఎంతో మంది కి అవగాహన కల్పించమని దాదాపు 38 మందికి పైగా నేత్రదానానికి ముందుకు రాగా, వారి ఆరోగ్య రీత్యా ఇప్పటివరకు 20 మంది ద్వారా నేత్రములు సేకరించి 40 మందికి వెలుగును ప్రసాదించడం జరిగిందని ఆనంద్ గురూజీ తెలిపారు

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ దస్తగిరి పర్ల, రెడ్ క్రాస్ ప్యాటర్న్ సభ్యులు రెంటాల చేతన ఆదిత్య, బైసాని రమేష్, లక్ష్మీనారాయణ సోదరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ మాజీ వైస్ చైర్మన్ మారుతి కుమార్ మాట్లాడుతూ గత ఆగస్టు 25న తన తల్లి చనిపోయారని, ఇప్పుడు తండ్రి చనిపోయారన్నారు. ఇద్దరి నేత్రములు సజీవంగా ఉండి ఇంకా సమాజాన్ని చూడాలని ఆలోచనతో తన తల్లిదండ్రులు ఇంకా సమాజాన్ని చూస్తుంటారు అనే ఒక భావనతో నేత్రదానం చేయడం జరిగిందన్నారు. అగ్నిలో కాలి బూడిద అయ్యే మట్టిలో కలిసిపోయే ఈ శరీరాన్ని ఈ కళ్ళను వృధా చేయకుండా ప్రతి ఒక్కరు కూడా నేత్రదానం చేసి ఎంతమంది జీవితాల్లో వెలుగును ప్రసాదించిన వారు కావాలని తెలిపారు. దస్తగిరి పర్ల మాట్లాడుతూ చనిపోయిన వెంటనే రెడ్ క్రాస్ కు సమాచారం అందిస్తే తమ బృందాన్ని పంపడం జరుగుతుందని, అలాగే నేత్రదానం చేయదలచిన వారు చనిపోయిన శరీరాన్ని ఫ్రీజర్ లో వెంటనే పెట్టినప్పుడు దాదాపు 12 గంటల వరకు నేత్రములు సేకరించవచ్చని అలాగే ఫ్రీజర్ అందుబాటులో లేనప్పుడు సిప్లాక్స్ ఐ డ్రాప్స్ ప్రతి అరగంటకు ఒకసారి వేస్తూ ఉంటే ఆరు గంటలకు పైగా నేత్రములు సేకరించవచ్చని తెలిపారు



– రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 21వ నేత్ర సేకరణ కార్యక్రమం

# కోట్ల విజయ భాస్కర్ రెడ్డి 105వ జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలు





మన గళండోన్ పట్టణం సమీపంలోని వెంకటేశ్వర ఐటిఐ కాలేజ్ వెంకట నాయిని పల్లె రోడ్డు దగ్గర ఈరోజు శుక్రవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి 105 వ జయంతిని పురస్కరించుకొని వారి స్మారకార్థంగా డోన్ పట్టణ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రికెట్ పోటీలు కోట్ల అభిమానులైన రైల్వే సుభాన్ మరియు అజీజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈయొక్క పోటీలను టిడిపి సీనియర్ నాయకు ఓబులాపురం శశి రెడ్డి, మాజీ ఎంపీపీ శేషిపణి గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికెహరికిషన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికె పణిరాజ్, ఓంప్రకాశ్, బాద్షా కమల్ తదితరులు కలసి ప్రారంభించారు.

# ఎల్ఐసీ లాభం 10,987 కోట్లు




మనగళం : ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను సంస్థ రూ.10,987 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.10,461 కోట్ల లాభంతో పోలిస్తే ఐదు శాతం వృద్ధిని కనబరిచింది. ఏడాదిక్రితం రూ.2,10,910 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం సమీక్షకాలానికిగాను రూ.2,22,864 కోట్లకు ఎగబాకినట్టు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో తొలి ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.7,525 కోట్లుగా నమోదవగా, రెన్యూవల్ ప్రీమియం రూ.59,885 కోట్లు వసూలయ్యాయి. ఇతర సంస్థల్లో పెట్టుబడులు పెట్టినందుకుగాను సంస్థకు రూ.1,02,930 కోట్ల ఆదాయం సమకూరింది.

జూన్‌తో ముగిసిన త్రైమాసికం నాటికి ఎల్ఐసీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ మొత్తం ఆరు శాతం ఎగబాకి రూ. 57.05 లక్షల కోట్లకు చేరుకున్నాయి. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సంస్థ తీసుకొచ్చిన బీమా సఖి యోజన పథకం కింద 1.99 లక్షల మంది మహిళా ఏజెంట్లను నియమించుకున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో దొరైస్వామి తెలిపారు. సమీక్షకాలంలో వ్యక్తిగత ప్రీమియం ఆదాయం ఆరు శాతం వృద్ధితో రూ.71,474 కోట్లుగా నమోదైంది. గ్రూపు ప్రీమియం ఆదాయం 2.46 శాతం అధికమై రూ.47,726 కోట్లుగా ఉన్నది. తొలి త్రైమాసికంలో సంస్థ కొత్తగా 30.39 లక్షల పాలసీలను విక్రయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో విక్రయించిన పాలసీలతో పోలిస్తే 14.75 శాతం తగ్గాయి.

# వరుసగా ఐదో ఏడాదీ.. జీతం తీసుకోని ముకేశ్ అంబానీ..!



మనగళం : ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 2025 ఆర్థిక సంవత్సరంలోనూ జీతం తీసుకోలేదు. తాజాగా సంస్థ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇలా ముకేశ్ అంబానీ జీతం తీసుకోకపోవడం వరుసగా ఇది ఐదో ఏడాది కావడం విశేషం. కరోనా, ఆర్థిక రంగం ఢీలా పడటంతో 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ముకేశ్ అంబానీ జీతం తీసుకోకుండా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అయితే అంతకుముందు మాత్రం 2008-09 నుంచి 2019-20 వరకు ఏటా రూ.15 కోట్లు తీసుకుంటూ వచ్చారు. కానీ కరోనా నేపథ్యంలో 2020-21 నుంచి జీతాన్ని తీసుకోబోనని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికీ అదే నిర్ణయానికి కట్టుబడి వరుసగా ఐదో ఏడాది కూడా జీతం తీసుకోలేదు. ఇక ముకేశ్ అంబానీ 103.3 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే 18వ కుబేరుడిగా కొనసాగుతున్నారు. మరోవైపు ముకేశ్ అంబానీ ముగ్గురు పిల్లలు ఇషా అంబానీ పిరమల్, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలు 2023 అక్టోబర్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లుగా బోర్డులో చేరిన విషయం తెలిసిందే. వారు కూడా జీతాలు తీసుకోవడం లేదు. బోర్డు సమావేశాలకు హాజరైనప్పుడు ఫీజులు మాత్రం చెల్లిస్తారు. అలాగే సంస్థ లాభాలపై కమీషన్‌నూ తీసుకుంటారు. వారు 2025 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కొక్కరు సిట్టింగ్ ఫీజుగా రూ.6 లక్షలు, కమీషన్‌గా రూ.2.25 కోట్లు అందుకున్నారు. అంతకు ముందు ఏడాది 2024 ఆర్థిక సంవత్సరంలో వారు ఒక్కొక్కరు రూ.కోటి కమీషన్ పొందారు. ఇక ముకేశ్ అంబానీ బంధువులైన నిఖిల్, హితల్ మేస్వానీ 2025 ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కరు రూ.25 కోట్లు అందుకున్నారు. అందులో రూ.7.28 కోట్లు జీతం, ప్రోత్సాహకాలు కాగా, రూ.44 లక్షలు రిటైరల్ బెనిఫిట్స్, రూ.17.28 కోట్లు కమీషన్‌గా అందుకున్నారు. ఇక ఆగస్టు 2023లో బోర్డు నుంచి వైదొలిగిన నీతా అంబానీకి సంబంధించిన వివరాలు 2025 ఆర్థిక సంవత్సరంలో కనిపించలేదు. అంతకు ముందు ఏడాది నీతా సిట్టింగ్ ఫీజుగా రూ.2 లక్షలు, రూ.97 లక్షలు కమీషన్‌గా అందుకున్నారు. ఇక 2022-23కుగాను నీతా అంబానీ రూ.6 లక్షల ఫీజు, రూ.2 కోట్ల కమీషన్‌గా పొందారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# తండ్రి..మె(న)చ్చిన.......తనయుడు







8వ పేజీ తరువాయి

నష్టపోగా, ఎస్పీ సుధీర్ కుమార్ అనుమతితో దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి ముగ్గురు నైజీరియన్లను,ఇద్దరు మణిపురి మహిళలను అరెస్టు చేసి, తీసుకువచ్చి, న్యాయస్థానంలో నిలబెట్టారు. కోర్టు ద్వారా సైబర్ క్రైం నిందితులకు శిక్ష పడేలా ఆయన చూడగలిగారు. పగటి పూట ఇళ్లలో దొంగతనాలు చేస్తూ హల్ ఛల్ చేసిన సబ్దార్ గ్యాంగ్ ను పట్టుకునేందుకు ఉత్తర ప్రదేశ్ కు వెళ్లి, వారిని అరెస్టు చేసి, కిలో బంగారం, 2 కిలోల వెండిని రికవరి చేయగలిగారు. మరో సైబర్ క్రైం కేసులో రాజస్థాన్ కు వెళ్లి, ఆ కేసును చేధించి, నిందితులను అరెస్టు చేసి, రికవరి చేసి, బాధితులకు సరైన న్యాయం అంది వచ్చేలా చూడగలిగారు. అంతే కాదు..గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకంకు సంబంధించి కాపర్ వైర్లను దొంగిలించిన మహారాష్ట్ర ముఠాను అరెస్టు చేశారు.

ఇలా..చెప్పుకుంటూ..పోతే...ఒక్కటా ? రెండా..?

ఎ(న్నె)న్నో..ఉన్నాయంటే..తానెంతటి ప్రతిభావంతుడో, తానెంతటి..ఘన చరితుడో...ఎవ్వరికైనా...ఇట్టే అవగతమవుతుంది.

అ(రి)వార్డులె(న్నె)న్నో : విధుల నిర్వర్తణలో వేగాన్ని,చొరవను, తెగువను చూపిన తనకు ఎన్నెన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయి. తనకు పోలీసు సేవాపతకం, డిజిపి కమెండేషన్, 16 అప్రిషియేషన్లు, జిఎస్సి,ఎంఎస్సి,అశోక్ సమ్మాన్,గౌరవ డాక్టరేట్ లు లభించాయి.

వారే..నిజమైన పోలీసులు : మీ విషయంలో నిజమైన పోలీసులెవరంటే..ఆయన ఠక్కున ఒక్కటే చెబుతారు. ప్రజలతో స్నేహంగా ఉంటూ,క్రిమినల్స్ తో కఠినంగా ఉండాలంటారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులను చిరునగవుతో పలకరించి, ఆనక వారి సమస్యను ఓపిగ్గా విని, ఆ సమస్య పరిష్కరిస్తామని తగిన భరోసా కల్పించేవారే..నిజమైన పోలీసులంటారాయన.




అడిషనల్ ఎస్పీ,ఎస్పీ...స్థాయి : చిత్తశుద్ధి,అంకితభావంతో పని చేసే తనకు పదోన్నతులు అంది వస్తే..తాను పదవీ విరమణ పొందే సమాయానికి అదనపు ఎస్పీ, లేదా ఎస్పీ స్థాయిని చేరుకునే అవకాశముంది.

యువతకు...సందేశం : యువత తగిన లక్ష్యాలను నిర్ధేశించుకుని, వాటి సాధనకు శ్రమించాలి. ఆరోగ్యం కోసం వ్యాయామం చేయాలి. తల్లిదండ్రుల పట్ల,ఉపాధ్యాయుల పట్ల గౌరవ ప్రపత్తులను కలిగి మెలగాలి. సమాజం పట్ల బాధ్యతగా ఉండాలి.మానవత్వ విలువలతో వ్యవహరించాలని నేటి ఆధునిక యువతకు సూచిస్తున్న తాను...ఓ మార్గదర్శి.

నిరంతర..సేవకుడే : తాను అవసరార్థులైన బాధితులకు అనునిత్యం అందుబాటులో ఉంటుంటారు. తనను ఎవ్వరైనా నగరంలోని స్థానిక త్రీటౌన్ లో సంప్రదించవచ్చంటుంటారు. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 91211 01061లో నైనా తనను బాధితులు సరైన న్యాయం పొందే దిశగా అర్ధరాత్రి, అపరాత్రన్నదే లేకుండా సంప్రదించవచ్చంటోన్న.. తాను...నిస్సందేహంగా..ఓ..సమాజహితైషి.

జీవితాశయం : మనం మరణిస్తే..మన హితులు,సన్నిహితులు ఏడవడం కాదు...అస్సలు మనతో ఎలాంటి బంధమూ లేని వ్యక్తులు బాధపడాలి. దివంగత మహా నేతలు ఎన్టీఆర్, డాక్టర్ వైఎస్సార్ లలా...చిరకాలం అందరూ గుర్తుంచుకుని, స్మరించుకునే స్థాయిని చేరాలని అహరహం తపిస్తోన్న..తాను...ఓ మనసున్న మనిషి.

# ఆరోగ్యంగా ఉండాలంటే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి!

మనగళం : ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. ఇటువంటి పరిస్థితిలో ఉదయాన్నే మంచిగా ప్రారంభించడం రోజంతా సెట్ చేయడంలో సహాయపడుతుంది. మీ శరీరాన్ని పూర్తిగా శక్తితో ఉంచుతుంది. ఇదే సమయంలో నేటి చెడు జీవనశైలి కారణంగా చాలా మంది ప్రజలు తమ జీవితంలో చెడు అలవాట్లను అలవర్చుకుంటారు. దాని కారణంగా వారు అనారోగ్యానికి గురవుతారు. సరైన మోతాదులో నీరు త్రాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం.. ఆహారంలో కొన్ని ఆరోగ్యకరమైన పానీయాలను చేర్చుకోవడం వంటి గుడ్ మార్నింగ్ అలవాట్లను కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇటువంటి పరిస్థితిలో ఆరోగ్యంగా ఉండటానికి ఈ రోజు నుండి కొన్ని చెడు అలవాట్లను వదిలేయాలి. ఇలా చేస్తే చాలా కాలం పాటు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీ లేదా ఏదైనా రకమైన కెఫిన్ తాగడం వల్ల శరీరంలో కార్టిసాల్ స్థాయి పెరుగుతుంది, ఇది ఒత్తిడి కారణంగా వృద్ధాప్యం, కొల్లాజెన్ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. ఇది డీహైడ్రేషన్, ఎసిడిటీని కలిగిస్తుంది. చర్మ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మీరు జూం స్థాయిలను సమతుల్యం చేయడానికి, ఆర్ద్రీకరణను పెంచడానికి వెచ్చని నీరు, నిమ్మకాయతో మీ రోజును ప్రారంభించవచ్చు. కొన్నిసార్లు ప్రజలు బిజీ రొటీన్ కారణంగా అల్పాహారం దాటవేస్తారు. అయితే అల్పాహారం మానేయడం వల్ల చర్మంపై, మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. జీవక్రియను పెంచడానికి.. రాత్రిపూట ఉపవాసం తర్వాత శరీరానికి అవసరమైన పోషకాలను అందించడానికి అల్పాహారం ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. కొల్లాజెన్‌ను పెంచడానికి, చర్మం కుంగిపోకుండా నిరోధించడానికి మీరు నట్స్, బెర్రీలు, గుడ్లు వంటి ప్రోటీన్-రిచ్.. యాంటీ-ఆక్సిడెంట్ రిచ్ ఫుడ్స్ తీసుకోవచ్చు. ఉదయం నిద్రలేచిన వెంటనే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. నిద్రలేవగానే నీళ్లు తాగకపోవడం వల్ల



డీహైడ్రేషన్ ఏర్పడి, చర్మంపై చెడు ప్రభావం చూపి, జీవక్రియ మందగించి శరీరంలో టాక్సిన్స్ స్థాయి పెరుగుతుంది. నీరు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. దీని కారణంగా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మీ శరీరం చాలా కాలం పాటు వ్యాధులకు దూరంగా ఉంటుంది.


# పొట్ట సమస్యలు తగ్గాలి అంటే!

మనగళం : ప్రస్తుత రోజుల్లో చాలామంది కడుపుకి సంబందించిన చాలారకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. మలబద్ధకం,అజీర్ణం, కడుపులో మంట కడుపు నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇలా పొట్టకు సంబంధించిన సమస్యలతో బాధపడేవారు ఇప్పుడు చెప్పబోయే చిట్కాను పాటించాలని చెబుతున్నారు. ఇంతకీ ఆ చిట్కా ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ప్రస్తుతం ఎక్కువ మంది మలబద్ధక సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. మలం విసర్జించేటప్పుడు నొప్పితో పాటు కొన్నిసార్లు రక్తం కూడా వస్తూ ఉంటుంది. మలబద్ధక సమస్య ఉన్నవారికి ఫ్రీగా మోషన్ అవ్వదు. మల విసర్జన చాలా కష్టంగా ఉంటుందట. ఈ సమస్యతో బాధపడేవారు వారానికి ఒకటి రెండు సార్లు మాత్రమే మల విసర్జనకి వెళ్తారు. అలా వెళ్ళినప్పుడు ప్రత్యక్ష నరకం చూస్తూ ఉంటారు. గంటలకొద్దీ బాత్రూంలో ఉంటారు. అయితే మలబద్ధకం సమస్యలు అధిగమించడానికి చాలామంది మార్కెట్లో దొరికే రకరకాల మెడిసిన్స్ ఉపయోగిస్తూ ఉంటారు. మరి ఆ మల బద్ధకం సమస్య నుంచి బయట పడాలంటే ఏమి చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పాలను నెయ్యితో కలిపి తీసుకోవడం వల్ల మల బద్ధకాన్ని తగ్గించుకోవచ్చుట. పాలు, నెయ్యి కలిపి తాగడం వల్ల జీర్ణ వ్యవస్థను మెరుగు పర్చడమే కాకుండా పేగుల కదలిక మెరుగుపడుతుందట. సరైన సమయంలో ఈ మిశ్రమాన్ని తాగితే మంచి ఫలితాలు ఉంటాయట. ?మలబద్ధకానికి చెక్ పెట్టడం కోసం ముందుగా ఒక గ్లాస్ పాలు తీసుకుని బాగా మరగించాలని చెబుతున్నారు. ఆ తర్వాత కాస్త చల్చార్చి గోరు వెచ్చగా ఉన్నప్పుడు ఒక స్పూన్ స్వచ్ఛమైన నెయ్యిని పాలలో కలపాలి. బాగా కలిపి గోరు వెచ్చగా ఉన్నప్పుడే నెమ్మదిగా తాగాలి. ఇలా చేయడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గిపోతుందట. అంతేకాకుండా పొట్టలో పేరుకుపోయిన చెడు అంతా బయటకు వచ్చేస్తుందట. పాలు, నెయ్యి కలయిక జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పాలలో కాల్షియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి పేగుల పనితీరును మెరుగుపరుస్తాయట. నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు ప్రేగుల కదలికను పెంచుతాయట. ఇది మలాన్ని సులభంగా తొలగించడంలో సహాయపడుతుందట. దీన్ని క్రమం తప్పకుండా



తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయట. నెయ్యి సహజ కందెనగా పనిచేస్తుందట. పేగు లోపల మలం వెళ్ళడానికి వీలు కల్పిస్తుందట. దీంతో మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందట. పేగులలో వాపు, చికాకు లేదా గ్యాస్ సమస్య ఉంటే , పాలు, నెయ్యి మిశ్రమం బెస్ట్ ఆప్షన్. ఈ మిశ్రమం తాగడం వల్ల పేగు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నెయ్యిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేగు మంటను తగ్గిస్తాయి. పాలు జీర్ణసమస్యలకు చెక్ పెడతాయి. ఈ కలయిక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పేగుల్ని ఆరోగ్యంగా ఉంచుతుందట. ఈ మిశ్రమాన్ని ఉదయం లేదా రాత్రి పడుకునే ముందు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందట. నిద్రపోయే ముందు దీన్ని తాగడం వల్ల, రాత్రంతా శరీరంలో పనిచేస్తుందట. అలాగే పేగులకు ఉపశమనం కలిగిస్తుందట. మరుసటి రోజు మలవిసర్జన సమయంలో ఎటువంటి ఇబ్బంది ఉండదట.

# నారింజ రోజూ ఒకటి తింటే దివ్యౌషధం అంట..



మనగళం : రోజుకు ఒక ఆపిల్ తినడం వల్ల వైద్యుడికి దూరంగా ఉండొచ్చని వైద్య నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు.. ఆపిల్ ఒక్కటే కాదు.. ప్రతిరోజూ ఒక నారింజ పండు తినడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆరెంజ్ తినడం ద్వారా.. మీరు చాలా వరకు ఒత్తిడి లేకుండా ఉంటారని.. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొంటున్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ప్రతిరోజూ ఒక నారింజ పండు తినడం వల్ల ఒక వ్యక్తిలో డిప్రెషన్ 20 శాతం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ – మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ పరిశోధకులు తెలిపారు. మైక్రోబయోమ్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. మీరు ప్రతిరోజూ ఒక నారింజ పండు తింటే, నిరాశ ప్రమాదం తగ్గుతుందని పేర్కొంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ – మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ మెహతా నేతృత్వంలో జరిగిన ఈ అధ్యయనంలో, సిట్రస్ పండ్లు పేగులో కనిపించే బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయని.. మానసిక స్థితిని మెరుగుపరిచే రెండు మెదడు రసాయనాల ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయని కనుగొన్నారు. సిట్రస్ పండ్లలో సెరోటోనిన్, డోపమైన్ కనిపిస్తాయి. ఇది నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది. పరిశోధకులు 100,000 కంటే ఎక్కువ మంది మహిళలను అధ్యయనం చేశారు. నారింజ వంటి సిట్రస్ పండ్లు తినడం వల్ల నిరాశ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు కనుగొన్నాయి. ఎందుకంటే సిట్రస్ పండ్లు ఫేకాలిబాక్టీరియం ప్రస్నిట్జి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. ఇది మానవ ప్రేగులలో కనిపించే ఒక రకమైన మంచి బ్యాక్టీరియా. ఇది న్యూరోట్రాన్స్మిటర్లు సెరోటోనిన్ మరియు డోపమైన్ లను పెంచుతుంది.. నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది.. మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ రాజ్ మెహతా మాట్లాడుతూ.. నారింజలో లభించే పోషకాలు.. ప్రేగులకు మంచివి.. ఇది మానసిక స్థితిని బాగా ఉంచుతుందని అన్నారు. మీరు మీ ఆహారంలో సిట్రస్ పండ్లను చేర్చుకుంటే, మీరు ఖచ్చితంగా నిరాశ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. సిట్రస్ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచడం, ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడం, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం వంటి అనేక లక్షణాలను కలిగి ఉన్నాయని డాక్టర్ రాజ్ మెహతా అన్నారు. సిట్రస్ పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వీటిని రెగ్యులర్‌గా తినాలని సూచించారు.

# వేసవికాలంలో పుచ్చకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

మనగళం : సమ్మర్ వచ్చింది అంటే చాలు మనకు మార్కెట్లలో ఎక్కడ చూసినా కూడా పుచ్చకాయలు ఎక్కువ మొత్తంలో కనిపిస్తూ ఉంటాయి. ఈ పుచ్చకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సమ్మర్ లో వచ్చే చాలా రకాల సమస్యల నుంచి బయట పడేస్తాయి. వేసవి తాపం నుంచి రక్షించే పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. చల్లదనంతో పాటు, తాజాగా తినగలిగే పండు ఇది. ఇందులో చాలా పోషకాలు ఉంటాయట. వీటి విత్తనాలు కూడా చాలా రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయట. పుచ్చ గింజలు ఐరన్, పొటాషియం, విటమిన్లతో నిండి ఉంటాయని చెబుతున్నారు. పుచ్చ పండుతో పాటు గింజలను తినడం వల్ల అనేక రకాలైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చుట. మలబద్ధకం ఉన్నవాళ్లు ప్రతిరోజూ తింటే సమస్య తగ్గుతుంది. పెదవుల్లో తేమ తగ్గకుండా కాపాడుతుందట. ఈ పండులో ఉన్న నీటి శాతం వల్ల మూత్రం సరిగ్గా రానివారు, మూత్ర విసర్జనలో మంట ఉన్నవారికి పుచ్చకాయ చక్కని ఔషధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. అలాగే పుచ్చపండు గింజలు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయట. పుచ్చకాయలను తరచూ తీసుకోవడం వల్ల చర్మ క్యాన్సర్, ఇన్ఫెక్షన్ వంటి చర్మ సమస్యలు తగ్గుముఖం పడతాయట.

# తండ్రి..మె(న)చ్చిన... తనయుడు

- సాధారణ మధ్య తరగతి కుటుంబాన..జన్మించాడు
- ప్రభుత్వ ఉద్యోగ నేపధ్యమున్న..ఇంట..పెరిగాడు
- తల్లి, దండ్రుల నుంచి నైతిక విలువలు,
  ఆదర్శ భావాలను...వారసత్వంగా..అందిపుచ్చుకున్నాడు
- చిన్ననాటి నుంచి స్వతహాగా మంచి..చదువరే
- ఉన్నత విద్యలను..అభ్యసించాడు
- పోలీసు అధికారి కావాలని..కలలెన్నో..గన్నాడు
- అహరహం..శ్రమించి,లక్ష్యసాధకుడయ్యాడు
- ఎస్సైగా పోలీసు శాఖలో..అ(తె)రంగేట్రం చేశాడు
- నేరస్థుల పాలిట..సింహ స్వప్నమయ్యాడు
- అసాంఘిక శక్తుల...పీచమణిచాడు
- విధి నిర్వహణకు.. కంకణబద్ధుడై.. చిత్తశుద్ధి, అంకితభావాలతో...
  పని చేసి, ఉన్నతాధికారుల..ప్రశంసలకు..పాత్రుడయ్యాడు
- అ(రి)వార్డులె(న్నె)న్నో...అందుకోగలిగాడు
- తగిన లక్ష్యాలను ఎంచుకుని, వాటి సాధనకు.. శ్రమించాలని
  యువతకు సూచిస్తున్న..మార్గదర్శి
- విధి నిర్వహణలో..బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,ప్రజా సేవకుడిగా..
  ప్రజల మదిలో..చిరస్థాయిగా నిలవడమే తన
  జీవితాశయమంటోన్న...సేవాతత్పరుడు

... నిగర్వి, నిరాడంబరుడు, స్నేహశీలి.. కర్నూలు త్రీ టౌన్ సి.ఐ. పెనుగొండ శేషయ్య..జీవిత విజయ..ప్రస్థానమిది...

(యస్.బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్స్ : 80087 88416, 94900 19196).











(మన గళం,కర్నూలు) : "...ఎన్నడో...తన భార్యకు మాటిచ్చిన..పాపానికి...తన తనయుడిని అరణ్యవాసానికి...వెళ్లమని...చెప్ప(లే)క..తల్లడిల్లిపోతోన్న...దశరథ మహారాజుని...ఓదార్చి,సోదర,సతీ సమేతుడై...కారడవులకేగాడు...శ్రీరామచంద్రుడు...అదే తీరుగ..తనకు సాఫ్ట్ వేర్ రంగాన రాణించాలన్న అభీష్టం, బలమైన ఆకాంక్షలున్నప్పటికిని, తాను పోలీసు శాఖలో ప్రవేశించాలని ఆశించిన తన తండ్రి ఆకాంక్షను ఈడేర్చి..తండ్రి మె(న)చ్చిన..తనయుడయ్యాడాయన..."

"...వైద్య చికిత్సల నిమిత్తం కర్నూలు నగరానికి చేరుకున్న ఓ వయసు పైబడిన మహిళ...ఎండ వేడిమికి తాళలేక, ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద సొమ్మసిల్లి,కుప్పకూలింది. అనునిత్యం రద్దీగా ఉండే..ఆ ప్రధాన రహదారిలో వాహన చోదకులు,పాదచారులు..హడావుడిగా కలియదిరుగుతూ...రాక,పోకలు సాగిస్తున్నారు. అయితే..ఏ ఒక్కరూ కూడా ఆ మహిళ దుస్థితిని..పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే..తాను...అందరిలా కాకుండా...అందుకు భిన్నంగా...స్పందించారు. అదే రహదారిపై వెళ్తోన్న ఆయన..తన పనులు మానుకుని, మరీ..ఆ మహిళను దగ్గరుండి, ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి, ఆమెకు తగిన వైద్య సేవలందేలా చూసి, తానో మానవతావాదినని..చెప్పకనే..చెప్పి, పలువురి మన్ననలను..అందుకోగలిగారు..."

"...విధి నిర్వహణలో...తాను..కరడుగట్టిన..ఖాకీనే, కానీ..అక్రమార్కులకు,అసాంఘిక శక్తుల విషయంలో మాత్రమే..తాను...కాఠిన్యుడు. అదే..అవసరార్థులైన, బాధితుల..విషయంలో మాత్రం..తానో...కారుణ్యమూర్తి..ఈ విషయం..తాను స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉన్న..స్టేషన్




## ...శాంతిభద్రతల పరిరక్షణే..'ధ్యేయం'...అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే..'లక్ష్యం'... ...'రీల్'..సింగం...కాదు...'రియల్'..'సింహ'మే..

పరిసరాలను..పరికిస్తే,పరిశీలించినంతనే..ఎవ్వరికైనా...ఇట్టే..అర్థమవుతుంది, అవగతమవుతుంది. తానో పోలీసు అధికారిననే దర్పం..తనకు లేనే లేదు. ప్రజల సొమ్ముతో పొందుతోన్న వేతనానికి తగిన రీతిన న్యాయం చేయాలనే..సమోన్నత భావనలు..తనవి. కాబట్టే..పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే అవసరార్థులైనా, బాధితులనైనా..తాను..చిరునగవుతో స్వాగతిస్తారు, వారి సమస్యలను ఓపిగ్గా, సహనంతో విని, వారి సమస్యల పరిష్కారానికే..తానున్నానంటూ...ఫ్రెండ్లీ పోలీసింగ్..అనే పదానికి...తగిన, ఓ నిజమైన...నిదర్శనమై..ముందుకు సాగుతున్నాడాయన..."

స్వగతం :

పూర్తి పేరు : పెనుగొండ శేషయ్య

తల్లి,దండ్రులు : లక్ష్మమ్మ,రామశేషయ్య దంపతులు

స్వస్థలం : కడప

పుట్టిన తేదీ : 1984

కుటుంబ నేపధ్యం : వారిది సాధారణ మధ్య తరగతి కుటుంబం. తన తాత,తండ్రి పోలీసు శాఖలో కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్ గా పని చేశారు. ఉద్యోగ నేపధ్యమున్న ఇంట ఆయన పెరిగారు. తన తల్లి కుటుంబ బాధ్యతల నిర్వర్తణలో తన తండ్రికి తగిన సహాయ,సహకారాలను అందించేవారు.

కుటుంబం : తన జీవిత సహధర్మచారిణి పేరు శ్రావణి, తాను ఉన్నత విద్యలను అభ్యసించి కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన భర్తకు చేదోడు,వాదోడుగ ఉంటున్నారు. ఆ దంపతులకు ఇద్దరు సంతానం. తమ సంతానంలో సాన్వి, 8వ తరగతి చదువుతుండగా, వారి అబ్బాయి రామ్ శరణ్ 4వ తరగతి చదువుతున్నారు.

విద్యాభ్యాసం : తాను 5వ తరగతి దాకా ముద్దనూరులో చదివారు. ఆపై జమ్మలమడుగులోని బాలాజీ హైస్కూల్ లో విద్యను అభ్యసించారు. ఇంటర్ కోర్సును కడప లో ఉన్న సెయింట్ జోసఫ్లో, డిగ్రీ కోర్సును కడపలో చదివారు. యం.బి.ఏ.కోర్సును రామాంతపూర్, హైదరాబాద్ నుంచి పూర్తి చేశారు. ఆనక పి.జి.కోర్సు సైతం పూర్తి చేశారు.

మంచి..చదువరే : తాను చిన్ననాటి నుంచి స్వతహాగా మంచి చదువరే. తరగతి గదుల్లో అందరిలోనూ, అన్నింటా ముందుండేందుకు తాను ప్రాధాన్యమిచ్చేవారు.

స్పోర్ట్స్ అండ్ గేమ్స్ : తనకు క్రీడలంటే మక్కువ. క్రికెట్,ఫుట్ బాల్, ఛెస్ లు ఆడేవారు. అయితే ప్రత్యేకించి తనకు క్రికెట్ క్రీడంటే తగని మక్కువ.

రుచి-అభిరుచి : తాను మాంసాహార,శాఖాహార వంటకాలన్నింటిని ఇష్టపడతారు. శాఖాహారంలో పప్పుచారు, బెండకాయ వేపుడు,మాంసాహారంలో చికెన్ అంటే తనకు మక్కువ ఎక్కువ. ఇక అభిరుచుల విషయానికి వస్తే శ్రావ్యమైన మధుర గీతాలను వినడం, పాడడమే.

స్ఫూర్తి-ఆదర్శం : ఇంకెవ్వరు..? తన తండ్రి రామశేషయ్యే. తనకు పలు ఉద్యోగాలొచ్చినా పోలీసు శాఖనే తాను ఎంచుకున్నారు.

బాధ-ఆనందం : తన తండ్రి మరణం తనను ఎంతగానో బా(వే)ధించింది. 2007లో తన తండ్రి మరణించారు. తనకు పోలీసు శాఖలో ఎస్సైగ ఉద్యోగం వచ్చిన కొన్నాళ్లకే తన తండ్రి మరణించడం తనను సుధీర్ఘ కాలం బాధించింది. ఇక ఆనందించిన సందర్భాలంటే తాను ఎస్సైగ ఉద్యోగంలో చేరాక, ప్రతి నెల వచ్చే వేతనం నుంచి కొంత పొదుపు చేసి, తన తల్లికి బంగారు గాజులు తీసుకువెళ్లి ఇచ్చారాయన. తన తల్లి ఆ బంగారు గాజులను తన తండ్రి పటం ఎదుట పెట్టి, మన అబ్బాయి తన సొంత వేతనంతో నాకు గాజులు తెచ్చాడండి..అంటూ..కొంత హర్షం వ్యక్తం చేసిన సందర్భమే. దీంతో పాటు తమకు అమ్మాయి పుట్టడం కూడా తనను ఎంతగనో ఆనందింపజేసిన సందర్భాలే.

న(మె)చ్చిన..అధికారులు : తనకు పోలీసు శాఖలో తనకు ఎలా మెలగాలో నేర్పిన ఉన్నతాధికారులంతా...తాను మెచ్చిన, తనకు నచ్చిన వారే.

బ్యాచ్ మేట్స్ : తన 2007 బ్యాచ్ మేట్స్ సి.ఐ.లు చంద్రబాబునాయుడు, రవిశంకర్ రెడ్డి,శ్రీరాం,మంజునాథ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డిలు.

పోలీస్..కాకపోతే..సాఫ్ట్ వేర్ ఉద్యోగే : తాను చదివిన ఉన్నత చదువులకు తనకు సాఫ్ట్ వేర్ రంగాన పలు ఆఫర్లొచ్చాయి. అయినా పోలీసు శాఖపై తనకున్న మక్కువతో తాను అదే శాఖను ఎంచుకున్నారు.

బెస్ట్ ఫ్రెండ్స్ : తాను అందరితోనూ కలుపుగోలుతనంతో ఉంటారు. ఈ నేపధ్యంలో తనకు అందరూ హితులే, సన్నిహితులే.


సినిమాలు : వీలు చిక్కితే చూస్తుంటారు.

న(మె)చ్చిన నటులు : మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఇష్టం.

ఉద్యోగ ప్రస్థానం : 2007లో తాను...తాను పోలీసు శాఖలో ఎస్సైగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. మొదట ఎస్సైగా చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం పి.ఎస్.కు వెళ్లారు, ఆనక లవనంపల్లి, కార్వేటి నగరం, చిత్తూరు 2 టౌన్, తిరుపతి విజిలెన్స్, గురవకొండ, నంద్యాల 2 టౌన్, కర్నూలు ఫోర్త్ టౌన్ లలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. ఆపై పదోన్నతి పై సి.ఐ.గా సి.సి.ఎస్,కర్నూలు, కర్నూలు తాలుకా పి.ఎస్.,డోన్ టౌన్, సిసిఎస్,కర్నూలు లో విధులు నిర్వర్తిస్తూ, కర్నూలు త్రీటౌన్ కు వచ్చారు.

ఘన..చరితుడే : తాను ఎస్సైగా, సి.ఐ.గా విధులు నిర్వర్తిస్తూనే..నేర విచారణ,ముద్దాయిలను అరెస్టు చేయడం,తదితర అంశాల్లో ఉన్నతాధికారుల ప్రశంసలకు పాత్రుడయ్యాడు. ఓ విధంగా చెప్పాలంటే దేశంలోనే ఎక్కడా చేయని విధంగా మొట్టమొదటి సైబర్ క్రైం కేసు విషయంలో తాను విజయం సాధించాడు. ఓ వ్యక్తి సైబర్ మోసానికి గురై, రూ.11 లక్షలు

7లో



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310